సంపుటి :02 సంచిక :142 పేజీలు :04 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

శుక్రవారం 25 , జూలై 2025

"అక్షర దర్బార్"
... ఇప్పుడు ప్రతి క్లిక్ వెనక ఓ సత్యం ఉంది.
స్కాన్ చేయండి!

## క్యాబినెట్ సమావేశం వాయిదా 4

- సీఎం, మంత్రుల ఢిల్లీ పర్యటనే కారణం
- తిరిగి 28వ తేదీన నిర్వహణ

## ఎయిర్‌పోర్టు నిర్మాణంలో
# పెద్ద కదలిక

- భూసేకరణకు రూ.205 కోట్ల విడుదల
- హర్షం వ్యక్తం చేస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లావాసులు

5



**అక్షరదర్బార్, వరంగల్:** వరంగల్ సమీపంలోని మామునూరులో బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్రం కొన్నినెలల క్రితం పచ్చజెండా ఊపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా చొరవ చూపిస్తుంది. దీనిలో భాగంగా తాజాగా కీలకమైన ముందడుగు వేసింది. భూసేకరణ కోసం తాజాగా రూ.205 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రూ.205 కోట్లను విడుదల చేస్తూ శుక్రవారం రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



## కళేబరాల కొవ్వుతో
# వంటనూనె తయారీ

5

- పరకాలలోని మాదారం కాలనీలో వెలుగులోకి
- స్థానికంగా చర్చనీయమైన ఈ వ్యవహారం







## ప్రజల మధ్యకు
# కలెక్టర్లు

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆరుగురు కలెక్టర్లు
- ప్రతిరోజూ స్కూళ్లు, హాస్టళ్ల తనిఖీ.. విద్యార్థుల సమస్యలపై ఆరా
- ఆసుపత్రుల సందర్శన. నిర్వహణ తీరు, వైద్య సేవల పరిశీలన
- మెరుగైన వసతులు కల్పించాలని అక్కడికక్కడే ఆదేశాలు
- ఎరువులు, పురుగు మందుల దుకాణాల తనిఖీ
- స్టాక్, రికార్డుల్లో తేడాలు ఉంటే హెచ్చరికలు

### సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో జోరుగా పర్యటనలు

2

కలెక్టర్లు కలెక్టరేట్లు వీడాలి. ప్రజల మధ్యకు రావాలి. అసలే వర్షా కాలం. వానలు దంచికొడుతున్నాయి. మీరంతా కార్యాలయాలకే పరిమితమైతే ప్రజలకు ఎవరు అండగా ఉంటారు. రైతులు యూరియా దొరక్క ఇబ్బంది పడుతున్నారు. కొందరు వ్యాపారులు నల్ల బజారుకు ఎరువులు, పురుగు మందులు తరలిస్తున్నారు. వారిపై నిఘా ఉండాలి. క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీ చేయాలి. రైతులకు అండగా నిలవాలి అని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపును అందుకున్న కలెక్టర్లు క్షేత్రస్థాయిలోకి వస్తున్నారు. బడులు, ఆసుపత్రులు, ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, జనగామ జిల్లాల్లోనూ కలెక్టర్లు పర్యటిస్తున్నారు. ప్రజలు, విద్యార్థుల బాగోగులు తెలుసుకుంటున్నారు. రైతులకు యూరియా, విత్తనాలు సక్రమంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు... – అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

## మత్తు పదార్థాల
# నివారణకు చర్యలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

5



# ప్రజలకు అండగా నిలవాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**అక్షరదర్బార్, హనుమకొండ:** ప్రజలకు నిజాయితీతో సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన శివకుమార్, వి నర్సయ్య, వి చంద్రమౌళి, ఆర్ ఎస్ శర్మ, సాంబయ్యలు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా, నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు

# మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బొజ్జం రమేష్

**అక్షరదర్బార్, పరకాల:** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడిగా హనుమకొండ జిల్లా పరకాలకు చెందిన బొజ్జం రమేష్ పటేల్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడలో జరిగిన మున్నూరు కాపు సంఘం సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తంరావు పటేల్, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ నియామక పత్రాన్ని బొజ్జం రమేష్ పటేల్ కు అందజేశారు. తనను తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ముఖ్యనేతలకు బొజ్జం రమేష్ పటేల్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. బొజ్జం రమేష్



పటేల్ తెలంగాణ మున్నూరు కాపు సంఘంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు.



అక్షర దర్బార్

# ప్రజల మధ్యకు కలెక్టర్లు

## సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో జోరుగా పర్యటనలు

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆరుగురు కలెక్టర్లు
- ప్రతిరోజూ స్కూళ్లు, హాస్టళ్ల తనిఖీ.. విద్యార్థుల సమస్యలపై ఆరా
- ఆసుపత్రుల సందర్శన. నిర్వహణ తీరు, వైద్య సేవల పరిశీలన
- మెరుగైన వసతులు కల్పించాలని అక్కడికక్కడే ఆదేశాలు
- ఎరువులు, పురుగు మందుల దుకాణాల తనిఖీ
- స్టాక్, రికార్డుల్లో తేడాలు ఉంటే హెచ్చరికలు



ఓ పీఏసీఎస్ లో రైతులతో మాట్లాడుతున్న వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద



ఓ స్కూలును సందర్శించిన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



చిట్యాల హాస్పిటల్ సందర్శించిన భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ఎరువుల దుకాణంలో నిల్వలను పరిశీలిస్తున్న
జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా

**అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి :** కలెక్టర్లు కలెక్టరేట్లు వీడాలి. ప్రజల మధ్యకు రావాలి. అసలే వర్షాకాలం. వానలు దంచికొడుతున్నాయి. మీరంతా కార్యాలయాలకే పరిమితమైతే ప్రజలకు ఎవరు అండగా ఉంటారు. రైతులు యూరియా దొరకక్క ఇబ్బంది పడుతున్నారు. కొందరు వ్యాపారులు నల్ల బజారుకు ఎరువులు, పురుగు మందులు తరలిస్తున్నారు. వారిపై నిఘా ఉండాలి. క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీ చేయాలి. రైతులకు అండగా నిలవాలి అని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపును అందుకున్న కలెక్టర్లు క్షేత్రస్థాయిలోకి వస్తున్నారు. బడులు, ఆసుపత్రులు, ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, జనగామ జిల్లాల్లోనూ కలెక్టర్లు పర్యటిస్తున్నారు. ప్రజలు, విద్యార్థుల బాగోగులు తెలుసుకుంటున్నారు. రైతులకు యూరియా, విత్తనాలు సక్రమంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు...

ముఖ్యమంత్రి పిలుపును అందుకున్న ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలోకి వస్తున్నారు. బడులు, హాస్టళ్లు, ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని కమ్యూనిటీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేస్తున్నారు. ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలపై ఆరా తీస్తున్నారు. సమయ పాలన పాటించని వైద్య సిబ్బంది, వైద్యులను హెచ్చరిస్తున్నారు. సహకార సంఘాల పరిధిలోని ఎరువులు, పురుగు మందుల స్టాక్ రికార్డులను పరిశీలిస్తున్నారు. రికార్డుల్లో ఏమైనా తేడాలు ఉంటే, మందలిస్తున్నారు.

### జనగామ జిల్లాలో..

జనగామ జిల్లాలో గురువారం కలెక్టర్ రిజ్వాన్ బాషా పర్యటించారు. జాఫర్ గఢ్ మండలంలోని సాయిరాం, కావేరి ఫెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. అలాగే అగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. జాఫర్‌గడ్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

### మహబూబాబాద్ జిల్లాలో

### వరంగల్ జిల్లాలో..

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద గురువారం నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం, బోలోనపల్లి, గుండ్ల పహాడ్‌లోని ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వయంగా విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం మండల వ్యాప్తంగా ఉన్న యూరియా, ఫెర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు. స్టాక్ నిల్వ, అమ్మకాల మధ్య తేడాలు గుర్తించి కొందరిని మందలించారు.

మానుకోట కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శుక్రవారం చిన్న గూడూరు, కురవి మండలం నేరేడ గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఎంపీడీవో కార్యాలయం,అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్న గూడూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. సిబ్బంది హాజరు వివరాలు పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు సిద్ధం చేస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం చిన్న పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని, షెడ్యూల్ ప్రకారం డైట్ మెనూ పక్కగా పాటించాలని ఆదేశించారు. చిన్నపిల్లలకు అర్థమయ్యే రీతిలో రైమ్స్ విద్య బోధనలు అందించాలని సూచించారు,
ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. పిల్లలకి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ డైట్ మెనూ పక్కా పాటించాలని అన్నారు, ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ తరగతుల ద్వారా అత్యుత్తమ బోధనలు అందించాలని ఆయన ఉపాధ్యాయులను ఆదేశించారు. పరిసరాలలో నిత్యం పరిశుభ్రంగా ఉంచుకుంటూ సాలిటేషన్ నిర్వహించాలని సూచించారు, స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని తెలిపారు. ప్రభుత్వం పిల్లలకు కల్పించే ఎడ్యుకేషనల్, హెల్త్, న్యూట్రిషన్, సానిటేషన్ తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించడం జరిగింది అన్నారు,
ఇప్పటికే ప్రతి ఒక్కరూ జిల్లా స్థాయి అధికారి వారికి కేటాయించిన ప్రదేశాలలో వసతి గృహాలను పాఠశాలలను తనిఖీ చేస్తున్నారని, విద్యాసంస్థల్లో చదువుతున్న పిల్లలకు మానసిక ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. అవసరం ఉన్నచోట మానసిక వైద్య నిపుణులు చేత కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థుల యొక్క హాజరు శాతం పెరిగేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని చర్యలు తీసుకోవాలని అన్నారు.

### భూపాలపల్లి జిల్లాలో..

భూపాలపల్లి జిల్లాలో రాహుల్‌శర్మ క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నారు. గురువారం కాటారం మండలంలో పర్యటించారు. మండల కేంద్రంలోని జ్యోతిబా పూలే గురుకులాన్ని సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. వారికి మెరుగైన వసతులు కల్పించాలని, పౌష్టికాహారం అందించాలని ప్రత్యేక అధికారి, సిబ్బందిని ఆదేశించారు. అలాగే హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీశ్, ములుగు జిల్లా కలెక్టర్ కూడా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. స్కూళ్లు, హాస్టళ్లు, పీఏసీఎస్ కేంద్రాలు, ప్రభుత్వ ఆస్పత్రులను తనిఖీ చేస్తున్నారు.

# గుణాత్మక విద్య బాధ్యత ఉపాధ్యాయులదే..



అక్షర దర్బార్, శాయంపేట : ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డీ వాసంతి అన్నారు. శుక్రవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పత్తిపాక కాంప్లెక్స్ మీటింగుకు ముఖ్యఅతిథిగా హాజరై ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొని వచ్చే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సమావేశంలో హనుమకొండ జిల్లా సమగ్ర శిక్ష గుణాత్మక విద్య కోఆర్డినేటర్ డాక్టర్ బీ మన్మోహన్, శాయంపేట మండల విద్యాశాఖ అధికారి భిక్షపతి, ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అనిత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఆర్ పీ లు అంజని, నారాయణ, అశోక్, మనోజ్, సురేందర్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పర్యటన ఏర్పాట్లు పర్యవేక్షించిన మాజీ ఎమ్మెల్యే



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : ఈనెల 27న తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు మొగుళ్ళపల్లి కి వస్తున్న సందర్భంగా కేటీఆర్ పర్యటన కార్యక్రమాలను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శుక్రవారం పరిశీలించారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్ళపల్లి మండలం, ఇస్సిపేట గ్రామ వాస్తవ్యులు మాజీ సర్పంచ్ కీ.శే కొడారి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణను కేటీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించనున్నారు. అనంతరం మొగుళ్ళపల్లి లక్ష్మిసాయి గార్డెన్స్ నందు మండల ముఖ్య నాయకులతో కేటీఆర్ పర్యటన ఏర్పాట్లు, కార్యకర్తల సమీకరణపై సమీక్షా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వెంట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బలుగూరి తిరుపతిరావు మాజీ జడ్పిటిసి జోరు కసదయ్య, పిడిసిల్ల మాజీ సర్పంచి నైనాకంటి ప్రభాకర్ రెడ్డి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్, నరహరి, వెంకట్ రెడ్డి, బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి, పెంతల రాజేందర్ రెడ్డి, రహీం, తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# సంబురాల ‘సాగు’కు వేళాయె..!

- జోరు వర్షాలతో అన్నదాత ఆనందం..!
- వరిసాగు మొదలుపెట్టిన రైతన్న
- ఇప్పటికే 65శాతం వర్షపాతం నమోదు
- ఏరువాక సాగులో రైతన్న బిజీబిజీ

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : గత రెండు మూడు రోజుల నుండి వరుసగా కురుస్తున్న వర్షాలతో.. అన్నదాత కళ్ళల్లో ఆనందం కనిపిస్తోంది. జూన్ 18 వరకు కనిపించని వర్షాలు గత రెండు మూడు రోజుల నుండి ముసురుతో మొదలై.. ఎడతెరిపి లేకుండా వర్షాలు పడటంతో.. రైతులు విత్తనాలు. వరి సాగుకు సన్నద్ధమయ్యారు. మొగుళ్ళపల్లి మండల వ్యాప్తంగా 65 శాతం వర్ష పాతం నమోదు కావడంతో అధికారులు రైతులను అప్రమత్తం చేశారు. అనవసరంగా ప్రజలు ఎవరు బయటికి రావద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారికంగా ప్రకటించారు. మరో నాలుగు రోజులు భారీ వర్షాలు ఉన్నందున రైతులు పొలాలను దున్ని వరి సాగు కోసం బిజీబిజీగా ఉన్నారు. మొన్నటి వరకు వర్షాలు లేనందున చెరువులు కుంటలు నీరు లేక అడుగంటి పోయాయి దీంతో రైతు సాగుకు వెనకంజ వేశారు. ఎట్టకేలకు గత రెండు మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో చెరువులు కుంటలలో మెల్లమెల్లగా నీరు చేరుతోంది వాగులు వంకల్లో నీటి ఎద్దడి మొదలవడంతో అన్నదాత ఆనందంగా ఏరువాక సాగటానికి సంసిద్ధంగా ఏర్పాట్లను చేసుకుంటున్నారు. రానున్న రెండు మూడు రోజులలో భారీ వర్షాలు పడే సూచనలు




ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికతో జిల్లా అధికార యంత్రాంగం కిందిస్థాయి ఉద్యోగులను అప్రమత్తం చేసింది ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ ఫ్రీ టోల్ నంబర్ను అలర్ట్ చేసింది. ముంపు ప్రాంతాల్లో ప్రజలకు 24 గంటలు రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# స్టేడియాన్ని పరిశీలించిన కలెక్టర్



అక్షరదర్బార్, హనుమకొండ : హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియాన్ని ఆమె కలియ తిరిగారు. జేఎన్ఎస్ స్టేడియంలోని వసతి సౌకర్యాలను కలెక్టర్ డీవైఎస్ఓ అశోక్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా యువజన క్రీడా అధికారి గుగులోతు అశోక్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు, కోచ్ , సిబ్బంది పాల్గొన్నారు.

# రాయపర్తి కాంప్లెక్స్ సందర్శించిన డీఈఓ వాసంతి..

- బోధనాభ్యాసన సామర్థ్యాలు ఉండాలి
- మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన డీఈవో వాసంతి





అక్షర దర్బార్, పరకాల : ఉపాధ్యాయల బోధన నైపుణ్యాలను మెరుగు పరచడానికి నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ రాయపర్తి సమావేశాన్ని హనుమకొండ డీఈవో వాసంతి సందర్శించారు. నడికుడ మండలం రాయపర్తి పాఠశాలలో రాష్ట్ర విద్యాశాఖ ఆదేశంతో మొదటి నెల స్కూల్ కాంప్లెక్స్ సమావేశము కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాలస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని హన్మకొండ డీఈవో వాసంతి సందర్శించి మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహిస్తున్న గ్రంథాలయాల ఆవశ్యకతల గురించి, ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం గురించి, లెర్నింగ్ అవుట్ కమ్స్ గురించి, బోధనాభ్యాసన సామర్థ్యాల గురించి, పాఠశాలలో నిర్వహించవలసిన రికార్డ్స్ గురించి, ఉపాధ్యాయులకు వివరించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపర్తి పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం సందర్శించి తాను స్వయంగా మధ్యాహ్న భోజన నిర్వాహకురాలతో మాట్లాడి కూర రుచి చూసి సంతృప్తి వ్యక్త పరచడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు, ఏఎంఓ బండారి మన్మోహన్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాల్ స్వామి, కాంప్లెక్స్ పరిధిలోని వివిధ హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# జులై 27న ఆదివాసీ సంఘాల విస్తృతస్థాయి సమావేశం



అక్షర దర్బార్, నూగూరు వెంకటాపురం : వెంకటాపురం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ ఆవరణలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 9 ను పురస్కరించుకొని సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం సంఘల నాయకులు మాట్లాడుతూ జులై 27న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఉదయం 11 గంటలకు ఆదివాసీ సంఘాలు, ఆదివాసీ మహిళా సంఘాలు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, ఆదివాసీ గ్రామ పెద్దలు, మండల పిసా మొబైలైజర్స్, పీసా కమిటీ సభ్యులు, అందరూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆగస్టు 9 న ఘనంగా నిర్వహించుటకు అజెండా అంశాలపైన విస్తృతంగా చర్చించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పూనేం రామచంద్రరావు, చింత సోమరాజు, పర్షిక సతీష్, రేగ గణేష్, కనితి వెంకటకృష్ణ, తాటి లక్ష్మణరావు, సోర్లం పుల్లయ్య, కంతి వెంకటేశ్వర్లు, గంగయ్య, రేగ గంగయ్య పాల్గొన్నారు.


# యూరియా కొరత అనేవి వదంతులే..

- కమిషనర్ ఆఫీస్ జేడీఏ బాలునాయక్



అక్షర దర్బార్, దుగ్గొండి : యూరియా కొరత ఉందంటూ వస్తున్న వదంతులను నమ్మి రైతులు ఆందోళన చెందకూడదని కమిషనర్ ఆఫీస్ జేడీఏ బాలు నాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పీఏసీఎస్, ఆగ్రోస్, ప్రైవేట్ ఎరువుల దుకాణాలను జేడీఏ బాలు నాయక్ కమిషనర్ ఆఫీస్ హైదరాబాద్ స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణాలలో యూరియా పంపిణీ తనిఖీ చేసి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంట విస్తీర్ణం ను బట్టి యూరియా సరఫరా చేయాలని సూచించారు. నెల వారి ప్రణాళిక ప్రకారం ఎరువులు సరఫరా చేయబడుతుందని తెలిపారు. యూరియా లేదని రైతులు ఎలాంటి ఆందోళన కు గురి కాకూడదు సూచించారు. రైతులకు అవసరం మేరకు మాత్రమే యూరియా వాడాలని, నిల్వ చేసుకోవడం వలన నత్రజని శాతం ఆవిరి అయిపోతుందని తెలిపారు. యూరియాను నిల్వ ఉంచరాదని తెలియచేశారు. నెలకు సరిపడా యూరియా నిల్వ ఉందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏడీఏ దామోదర్ రెడ్డి, ఏవో మాధవి, ఏఈఓ లు హనుమంతు, విజయ్, వైజయంతి, రాజేష్, పాక్స్, సీఈఓ భిక్షపతి రైతులు పొగాకు మోహన్, గై సదానందం పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల కేంద్రానికి చెందిన మాజీ గ్రామ ఉప సర్పంచ్ కీ.శే కోడెల రాజయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యుల్ని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పరామర్శించారు. రాజయ్య చిత్రపటానికి పువ్వులను సమర్పించి నివాళులు అర్పించారు. వారి వెంట టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ చిట్యాల యూత్ అధ్యక్షుడు తవటం నవీన్, టౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్, పెరుమాండ్ల రవీందర్, పసుపుల శీను, కోడేల రాజమల్లు, సదానందం, రవి, రాంబాబు, నరేందర్, తాటిపల్లి శీను, రజినీకాంత్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో తనిఖీలు

అక్షర దర్బార్, నూగూరు వెంకటాపురం : జూలై 28 నుండి ఆగస్టు మూడో తేదీ వరకు మావోయిస్టు వారోత్సవాలు నేపథ్యంలో పోలీసులు మండలంలోని బోధపురం గ్రామంలోని తిప్పాపురం క్రాస్ వద్ద ఎస్సై కొప్పుల తిరుపతి రావు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి సరైన పత్రాలు లేని వాహనాల యజమానులకు జరిమానాలు విధించారు. ఈ తనిఖీలలో ప్రొహిబిషనరీ ఎస్సైలు సాయికృష్ణ, తిరుపతిరెడ్డి, సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



# స్థానిక పోరులో పార్టీగెలుపే లక్ష్యంగా కృషిచేయాలి

## - బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ



అక్షర దర్బార్, నూగూరు వెంకటాపురం : రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రతి గ్రామంలో బీజేపీని బలోపేతం చేసే విధంగా కార్యకర్తలు అంతా సిద్ధంగా ఉండాలని పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజ ధర్మా పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు రామెల్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీని ప్రతి గ్రామంలో బలోపేతం చేయాలని ఆ దిశగా కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పార్టీ అమలు చేస్తున్న పథకాల గురించి కార్యకర్తలు వివరించారు. ప్రధానమంత్రి అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై యువ నాయకుడు ముడుంబా లోకేష్ ను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లె సునీల్, మాజీ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఉప్పల కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నోముల శ్రీ కిషన్, మండల ఉపాధ్యక్షులు తోట సతీష్, నాయకులు మట్టి రమేష్, సంక హేమ సుందర్, జల్లిగంపల్లి లక్ష్మీపతి, కోగిల శ్రీను, సర్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయపన్ను శాఖ ఆధ్వర్యంలో వ్యాపారులకు అవగాహన సదస్సు



అక్షరదర్బార్, వరంగల్ : ది వరంగల్ బులియన్ జ్యువలరీ అండ్ డైమండ్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇక్కడ ఆదాయ పన్ను శాఖ అవగాహన సదస్సు నిర్వహించింది. హైదరాబాద్ కు చెందిన ఇంటెలిజెన్స్ క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు రామ్ కుమార్, సాయిరాం ఫామ్ 61, ఫామ్ 60 పాన్ కార్డు వెరిఫికేషన్ పై అవగాహన కల్పించారు. ఫామ్ 61, పాన్ కార్డు ఇన్వెస్టిగేషన్ లో భాగంగా ప్రతి కస్టమర్ నుంచి వ్యాపార లావాదేవీలు జరపడానికి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బులియన్ మర్చంట్ వైస్ ప్రెసిడెంట్, వరంగల్ బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండు శ్రీనివాస్, తెలంగాణ బులియన్ మర్చంట్ జాయింట్ సెక్రెటరీ గార్లపాటి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షుడు పడిశాల నాగరాజు, కార్యదర్శి ముంద్రాతి రాజేష్, కోశాధికారి నాళ్ల సతీష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# నలుగురు ఏపీఎంల బదిలీ



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు నూతనంగా నలుగురు ఏపీఎమ్ లు బదిలీపై వచ్చారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లాకు నూతనంగా వచ్చిన ఏపీఎమ్ లను కౌన్సిలింగ్ నిర్వహించి వివిధ మండలాలకు కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాల అమలుకు ప్రతి ఏపీయం కృషి చేయాలన్నారు. శాఖా పరంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమయానుకులంగా సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. పారదర్శకంగా, బాధ్యతతో విధులు నిర్వహించాలని, ప్రజలతో సమన్వయం పెంపొందించుకోవాలన్నారు. బదిలీపై వచ్చిన వారిలో ప్రేమ్ రాజ్ - రేగొండ, పద్మ - భూపాలపల్లి, రాజన్న - మహాదేవ్ పూర్ టేకుమట్ల మంజుల ను కేటాయించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్

## - జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

అక్షరదర్బార్, హనుమకొండ: వర్షాకాలం దృష్ట్యా భారత వాతావరణ శాఖ సూచనల మేరకు హనుమకొండ జిల్లాలో మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజల సౌకర్యార్థం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలకు 24 గంటల పాటు సేవలందించేందుకు కంట్రోల్ రూమ్ ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్ ను సంప్రదించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1115 అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

# 27న లైసెన్స్ సర్వేయర్ల అర్హత పరీక్ష

## - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

అక్షరదర్బార్, జనగామ: ఈనెల 27న జరగనున్న లైసెన్స్ సర్వేయర్ల అర్హత పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. పరీక్ష నిర్వహణపై శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ రివ్యూ చేశారు. ఈ నెల 27న స్థానిక ఏబీవీ కాలేజ్ లో జరిగే లైసెన్స్ సర్వేయర్ల అర్హత పరీక్షను ఎలాంటి ఆటంకాలు ఎదురు కాకుండా పక్కాగా నిర్వహించాలన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ పరీక్షకి మొత్తం 173 మంది హాజరవ్వనున్నారని, ఇన్విజిలెటర్ లు 8 మంది ఉంటారన్నారు. ఈ పరీక్షకి ఏడీ ల్యాండ్, సర్వే కోఆర్డినేటర్, చీఫ్ సూపరింటెండెంట్ గా, డీఎస్డీవో, చీఫ్ అబ్జర్వర్ గా బీసీ వెల్ఫేర్ అధికారి వ్యవహరించనున్నారు.



# చిట్యాల ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్





అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలకేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్లో జనరల్ వార్డ్ క్షుణ్ణంగా పరిశీలించారు. గతంలో వైద్యం పొందిన వారి వివరాలు తెలుసుకొని రిజిస్టర్ లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సరియైన వైద్యాన్ని అందించాలన్నారు.
రోగుల పట్ల వారితో వచ్చే వారి పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమున్న సౌకర్యాలను కల్పించడంతోపాటు డాక్టర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆసుపత్రిలో మరింత మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఓ వాల్యా నాయక్, స్థానిక తహసీల్దార్ ఇమామ్ బాబా, ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ శ్రీకాంత్, ఆర్ఐ రాజేందర్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై కాంగ్రెస్ నాయకుల విస్తృత సమావేశం

అక్షర దర్బార్, నూగూరు వెంకటాపురం : మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్నిశుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పీఏసీఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో విజయాలను, అపజయాలను, తన అనుభవాలను ఈ సందర్భంగా కార్యకర్తలు వివరించారు. కాంగ్రెస్ పార్టీ మహాసముద్రం లాంటిదని పదవులు వస్తుంటాయి పోతుంటాయి కానీ పార్టీ కోసం కష్టపడ్డ వాళ్లకి పార్టీ ఎక్కువ ప్రాధాన్యత ఎప్పుడైనా ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మండల నాయకులు కార్యకర్తలు ప్రతి గ్రామంలోని గడపగడపకు తీసుకు వెళ్లి వివరించాలని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులకు అందుతున్నాయో లేదో తెలుసుకోవాలని అన్నారు. గ్రామాలలో ఏమైనా సమస్యలు తెలుసుకొని పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు అధైర్య పడద్దని అర్హత ఉన్న ప్రతి కార్యకర్తకు ఇల్లు మంజూరు అవుతుందని తెలిపారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అధికారుల అవగాహన లోపం వల్ల ఇబ్బందులు తలెత్తయని రాబోయే, ఎంపీటీసీ, జడ్పిటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసే జడ్పిటిసితో పాటు ఎంపీటీసీలను మండలంలోని 18 సర్పంచ్ లను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ ఈమధ్య మండల కాంగ్రెస్ పార్టీలో కలహాలు ఉన్నాయని అక్కడక్కడ ఊహగానాలు వినిపించాయని మండల పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా ఒకే కుటుంబంగా కలిసి మెలిసి ఉన్నామని మాలో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు, యూత్ అధ్యక్షులు చిట్టెం సాయి కృష్ణ, మాజీ ఎంపీటీసీలు గార్లపాటి రవి, కొండపర్తి సీతాదేవి నాయకులు కళాధర్ రావు, శ్రీరాముల రమేష్, పల్నాటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాబినెట్ సమావేశం వాయిదా

## - సీఎం, మంత్రుల ఢిల్లీ పర్యటనే కారణం

## - తిరిగి 28వ తేదీన నిర్వహణ

అక్షరదర్బార్, హైదరాబాద్ : హైదరాబాద్లోని సచివాలయంలో శుక్రవారం జరగాల్సిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు ఐదుగురు మంత్రులు ఢిల్లీ పర్యటనలో ఉండటం వల్లే శుక్రవారం జరుగనున్న సమావేశం పోస్ట్పోన్ అయింది. 28న ఈ భేటీ నిర్వహించనున్నట్టు అధికారిక ప్రకటన వచ్చింది. ఏఐసీసీ కీలక భేటీల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితో పాటు మంత్రులు ఉత్తమ్కుమార్రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి దిల్లీలోనే ఉన్నారు. 28వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు సీఎం కార్యాలయం ప్రకటించింది.

# ఎరువుల షాపుల్లో అధికారుల తనిఖీలు

## - నిల్వలు, రికార్డుల పరిశీలన

అక్షరదర్బార్, మహబూబాబాద్ : జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లాలోని 18 మండలాల్లో ఉన్న ఫర్టిలైజర్స్, సీడ్స్, పురుగు మందుల దుకాణాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి వ్యవసాయ శాఖ అధికారి అజ్మీరా శ్రీనివాస రావు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు, మండల విస్తరణ అధికారులు, సంబంధిత సిబ్బంది అందరూ కలిసి ఎరువుల దుకాణాల తనిఖీల్లో పాల్గొన్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని స్టాకును, నిల్వ ఉన్న ప్రస్తుత స్టాకు వివరాలు, ఆన్లైన్ రిజిస్టర్, గోడౌన్ లు క్రాస్ చెక్ చేశారని, రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్టాకు అందుబాటులో ఉన్నా పంపిణీ, అమ్మకాలు చేయని డీలర్ల లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత సీజన్ కు అనుగుణంగా జిల్లాలో యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఫర్టిలైజర్స్ దుకాణాల నుంచి కొనుగోలు చేసిన యూరియా, ఫెర్టిలైజర్స్, విత్తనాలకు ప్రతి బస్తాకి తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని అన్నారు. కల్తీ విత్తనాలు, ఎరువులు, విక్రయిస్తే కఠిన చర్య లు తీసుకుంటామని స్పష్టం చేశారు. జి ల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేప థ్యంలో నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలని అన్నారు.



## మత్తు పదార్థాల నివారణకు పటిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద



అక్షరదర్బార్, వరంగల్ : మత్తు పదార్థాలను నివారించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి జిల్లాస్థాయి నార్కోటిక్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నియంత్రణ, నషాముక్త భారత్ లో భాగంగా చేపడుతున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. పోలీస్, విద్యా, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మత్తు పదార్థాలతో జరిగే అనర్ధాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా యువతలో చైతన్యం తేవాలన్నారు. డీ అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులు గంజాయి వినియోగించకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. ఈ సమీక్షలో జెడ్పీ సీఈవో రామిరెడ్డి, డీఇఓ జ్ఞానేశ్వర్, డీడబ్ల్యుఓ రాజమణి, డీఎంహెచ్ ఓ సాంబశివరావు , పోలీసు, నార్కోటిక్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎయిర్‌పోర్టు నిర్మాణంలో కదలిక..

- భూసేకరణకు రూ.205 కోట్ల విడుదల
- హర్ష వ్యక్తం చేస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లావాసులు

అక్షరదర్బార్, వరంగల్ : వరంగల్ సమీపంలోని మామునూరులో బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్రం కొన్నినెలల క్రితం పచ్చజెండా ఊపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా చొరవ చూపిస్తుంది. దీనిలో భాగంగా తాజాగా కీలకమైన ముందడుగు వేసింది. భూసేకరణ కోసం తాజాగా రూ.205 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రూ.205 కోట్లను విడుదల చేస్తూ శుక్రవారం రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఈ ఏడాది మార్చిలో విమానాశ్రయానికి అనుమతి ప్రకటించి, ఏఏఐ (ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా)కి బాధ్యతలు అప్పగించారు. మరో 253 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అప్పగిస్తే నిర్మాణానికి శ్రీకారం చుడతామని కేంద్రం వెల్లడించింది. దీనితో భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయడంతోపాటు, నిధుల విడుదల ద్వారా ప్రాజెక్టు ముందుకు కదులనున్నది. కొత్త విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగ్గా ఉండనున్నాయి.



- రూ.13.74 కోట్లు క్లైమ్

వరంగల్ మామునూర్ విమానాశ్రయం నిర్మాణానికి ప్రభుత్వం రూ.205 కోట్లు మంజూరు చేస్తూ జీఓ జారీ చేసిందని, అందులో ఎయిర్ పోర్ట్ లో భూమి కోల్పోయిన నక్కలపల్లి గ్రామానికి సంబంధించినక్లియర్ టైటిల్ గల 15 మంది రైతుల ఖాతాల్లో వేయుటకు రూ.13 కోట్ల 74 లక్షలు బిల్లు క్లైమ్ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పశు కళేబరాల కొవ్వుతో వంటనూనె తయారీ



- పరకాలలోని మాదారం కాలనీలో వెలుగులోకి
- స్థానికంగా చర్చనీయమైన ఈ వ్యవహారం

అక్షరదర్బార్, పరకాల : తమ స్వప్రయోజనాల కోసం కొందరు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇలాంటిదే ఒకటి హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో వెలుగు చూసింది. పరకాల పట్టణంలోని మాదారం కాలనీలో పశువుల కళేబరాల కొవ్వుతో వంట నూనె తయారు చేస్తున్న ఘటన బయటపడింది. ఒక వ్యక్తి ఇంట్లో ఎద్దులు, గేదెల కళేబారాల కొవ్వును మరిగించి వంట నూనె తయారు చేస్తున్నట్లు స్థానికులు గుర్తించారు. దుర్వాసన వస్తుండటంతో అనుమానంతో స్థానికులు శుక్రవారం సదరు వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి చూడగా గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు ఈ వంట నూనె తయారీదారులను నిలదీయగా కళేబరాల కొవ్వును మరిగించి తయారు చేస్తున్న నూనెను కోళ్ల ఫారాలకు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. అయితే ఈ నూనె కొంతమంది వ్యాపారులకు సరఫరా అవుతుందని, వంటల తయారీకి సదరు వ్యాపారులు దీన్ని అమ్ముతున్నారని స్థానికులు అనుమాన వ్యక్తం చేస్తున్నారు. అయితే కళేబరాల కొవ్వుతో ఇక్కడ వంట నూనె తయారీ ఎప్పటినుంచి జరుగుతుంది, తయారవుతున్న వంట నూనె ఎక్కడికి వెళ్తుంది అనేది స్థానికంగా చర్చనీయాంశమైంది. అధికారులు రంగంలోకి దిగి విచారణ జరిపితే గాని వాస్తవాలు వెలుగు చూసే అవకాశం ఉంది.

## మత్తు పదార్థాల నివారణకు చర్యలు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

అక్షరదర్బార్, వరంగల్ : మత్తు పదార్థాలను నివారించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి జిల్లాస్థాయి నార్కోటిక్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నియంత్రణ, నషాముక్త భారత్ లో భాగంగా చేపడుతున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. పోలీస్, విద్యా, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మత్తు పదార్థాలతో జరిగే అనర్ధాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా యువతలో చైతన్యం తేవాలన్నారు. డీ అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులు గంజాయి వినియోగించకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. ఈ సమీక్షలో జెడ్పీ సీఈవో రామిరెడ్డి, డీఇఓ జ్ఞానేశ్వర్, డీడబ్ల్యుఓ రాజమణి, డీఎంహెచ్ ఓ సాంబశివరావు, పోలీసు, నార్కోటిక్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులను ఎంపిక చేయాలి



- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికపై సమీక్షా

అక్షరదర్బార్, హనుమకొండ : ఇందిర సౌర గిరి జలవికాసం పథకానికి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఇందిర సౌర గిరి జల వికాసం పథకం గురించి ఐటీడీఏ, వ్యవసాయ, ఉద్యాన, గిరిజన సంక్షేమ, డీఆర్డీఏ, అటవీ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించి ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం నిర్దేశిత లక్ష్యం, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ, పథకం ద్వారా లబ్ధిదారులకు చేకూరే ప్రయోజనాల గురించి సంబంధిత శాఖల అధికారులు వివరించారు. ప్రభుత్వం ఈ పథకం కింద హనుమకొండ జిల్లాకు 2025- 26 సంవత్సరానికి గాను 64 మంది లబ్ధిదారులకు చెందిన 58 ఎకరాల పోడు భూములకు మంజూరు ఇచ్చినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ పథకం ద్వారా పోడు పట్టాలు కలిగిన గిరిజనులకు, 2.20 ఎకరాల భూమి కలిగిన గిరిజన రైతుకు రూ. ఆరు లక్షలతో బోరు, పంపుసెట్టు, 5 లేదా 7.5 హార్స్ పవర్ గల మోటారు, పైపులు, సోలార్ పలకలు ఉచితంగా ప్రభుత్వం మంజూరు చేస్తుందని అధికారులు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇందిర సౌర గిరి జల వికాసం పథకానికి లబ్ధిదారులను మండల స్థాయి కమిటీలు ఎంపిక చేసి, కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా కమిటీకి ఎంపిక కోసం అందేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఒక కుటుంబాన్ని ఒక యూనిట్ గా పరిగణిస్తారని పేర్కొన్నారు. నిబంధనల మేరకు లబ్ధిదారులకు ఉండాల్సిన 2.20 ఎకరాల భూమి కంటే తక్కువ ఉన్నట్లయితే చుట్టుపక్కల ఉన్న రైతుల్లో ఇద్దరూ లేదంటే ముగ్గురిని కలిపి ఒక యూనిట్ గా పరిగణిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిటిడిఓ ప్రేమ కళ, డీఆర్డీవో మేన శ్రీను, ఇతర అధికారులు పాల్గొన్నారు.

